నగరంలో 'ప్రజాపాలన'కు ఏర్పాట్లు

- రేపటి నుంచి డివిజన్ల వారీగా సభల నిర్వహణ
- పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ
- ప్రతి డివిజన్‌లో ఆరు కౌంటర్లు.. టీం లీడర్లుగా బల్దియా ఉన్నతాధికారులకు బాధ్యతలు

కార్పొరేషన్, డిసెంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణకు చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమ నిర్వహణకు బల్దియా ఏర్పాట్లు చేస్తున్నది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు డివిజన్ల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 28 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఆయా డివిజన్లలో దరఖాస్తులను స్వీకరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజూ పది డివిజన్లలో మాత్రమే ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఆయా డివిజన్లలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కౌంటర్ల వద్ద బల్దియా సిబ్బంది తీసుకోవడంతో పాటు దరఖాస్తుదారులకు రసీదు ఇస్తారు. దీనికి అనుగుణంగా ఆయా డివిజన్ల వారీగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా డివిజన్లలో ప్రజలకు అనువైన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అడిషనల్ కమిషనర్ స్వరూపారాణి తెలిపారు. ప్రతిరోజూ పది డివిజన్లలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి టీం లీడర్లుగా బల్దియా ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, అసిస్టెంట్ కమిషనర్ నరేశ్‌బాబు, అర్బన్ తహసీల్దార్ రమేశ్, డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ భానుచందర్, ఈఈ మహేందర్, కిట్టప్ప, శానిటరీ సూపర్‌వైజర్ రాజ మనోహర్, కార్యదర్శి వెంకన్న, ఇన్‌చార్జి ఏసీపీ శ్రీహరి, మెప్మా పీడీ రవీందర్ పర్యవేక్షించనున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించే కేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు బల్దియా అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు మంచినీటి సదుపాయంతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు.

డివిజన్ల వారీగా కార్యక్రమ వివరాలు

ఈనెల 28న ఒకటో డివిజన్ (తీగలగుట్టపల్లి)లోని జడ్పీ హెచ్ఎస్‌లో, 6వ డివిజన్‌లోని జిల్లా వజ్రమ్మ ఫంక్షన్ హాల్‌లో, 12వ డివిజన్ (భగత్‌నగర్)లోని శివాలయం వద్ద, 14వ డివిజన్‌లోని రాజీవ్‌పార్కు సమీపంలో, 18వ డివిజన్‌లోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 20వ డివిజన్‌లోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 25వ డివిజన్‌లోని ప్రజాభవన్ మైత్రీ కన్వెన్షన్ వద్ద, 33వ డివిజన్‌లో గల పోలీస్ క్వార్టర్స్‌లోని ప్రభుత్వ స్కూల్‌లో, 42వ డివిజన్‌లోని వావిలాలపల్లి మున్సిపల్ పార్కులో, 45వ డివిజన్‌లోని కృష్ణమందిర్ చౌరస్తాలో నిర్వహించనున్నారు.

- 29న 2వ డివిజన్ (తీగలగుట్టపల్లి)లోని పోచమ్మ ఆలయం వద్ద, 7వ డివిజన్ (హౌసింగ్‌బోర్డు కాలనీ)లోని కూరగాయల మార్కెట్ వద్ద, సదాశివపల్లిలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 13వ డివిజన్‌లోని హనుమాన్ ఆలయం వద్ద, 15వ డివిజన్ (ప్రగతినగర్)లోని మహిళా సంఘ భవనంలో, 19వ డివిజన్‌లోని అంబేద్కర్ భవన్‌లో, 21వ డివిజన్‌లోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 26వ డివిజన్‌లోని గాంధీ స్కూల్‌లో, 34వ డివిజన్‌లోని రఘుపతిరెడ్డి క్లీనిక్ సమీపంలో, 46వ డివిజన్‌లోని షాదీఖాన ఫంక్షన్ హాల్‌లో, 49వ డివిజన్‌లోని గురుద్వారా వద్ద నిర్వహించనున్నారు.
- 30న 3వ డివిజన్‌లోని జమ్మిగడ్డె హనుమాన్ ఆలయం వద్ద, 8వ డివిజన్‌లోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, 16వ డివిజన్‌లోని మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో, 22వ డివిజన్‌లోని రోడ్డు నంబర్ 10లో, 27వ డివిజన్‌లోని ఎడ్యుకేర్ స్కూల్‌లో, 30వ డివిజన్‌లోని మారుతీనగర్ జెండా చౌరస్తా వద్ద, 35వ డివిజన్‌లోని ప్రభుత్వ హైస్కూల్‌లో, 37వ డివిజన్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద, 48వ డివిజన్‌లోని మైసమ్మ టెంపుల్ వద్ద, 51వ డివిజన్‌లోని మార్వాడీ టెంపుల్ వద్ద ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు.
- జనవరి 2న 4వ డివిజన్‌లోని గల్ఫ్ స్కూల్‌లో, 9వ డివిజన్‌లోని అన్నమనేని గార్డెన్‌లో, 17వ డివిజన్‌లోని వినాయక కాలనీ కమ్యూనిటీ హాల్‌లో, 23వ డివిజన్‌లోని మహిళా కమ్యూనిటీ హాల్‌లో, 28వ డివిజన్‌లోని తొవిటి శంకరయ్య ఇంటి సమీపంలో, 31వ డివిజన్‌లోని కేఈఎస్ గార్డెన్‌లో, 38వ డివిజన్‌లోని రాంనగర్ ప్రభుత్వ స్కూల్‌లో, 40వ డివిజన్‌లోని గుండ్ల హనుమాండ్ల వద్ద, 50వ డివిజన్ (గణేశనగర్)లోని న్యూ రేషన్ షాపు వద్ద, 54వ డివిజన్‌లో రైతు బజార్ ఏరియాలో నిర్వహిస్తారు.
- 3న 5వ డివిజన్‌లోని బాంబే స్కూల్, 10వ డివిజన్‌లోని ప్రభుత్వ హైస్కూల్, 29వ డివిజన్‌లోని న్యూ మంగళవాడ కార్యాలయం వద్ద సభలు జరుగుతాయి. ఈ నెల 30న 9వ వార్డులో దమ్మక్కపేట పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, 10వ వార్డులో ఇప్పలనర్సింగాపూర్ పాత గ్రామపంచాయతీ వద్ద, 11వ వార్డులో ఇప్పలనర్సింగాపూర్ పాత గ్రామపంచాయతీ వద్ద, 12వ వార్డులో బీసీ కాలనీలోని దేవేందర్‌రెడ్డి ఇంటి వద్ద సభ నిర్వహిస్తారు. జనవరి 2న 13 వార్డులోని పెట్రోల్ బంక్ పక్కన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద, 14వ వార్డులో బోర్నపల్లి పాత గ్రామపంచాయతీ భవనం వద్ద, 15వ వార్డులో ఎస్ డబ్ల్యూ కాలనీ వద్ద, 16వ వార్డులో పాత శంకర్ రైస్‌మిల్లు వద్ద గ్రామసభలు నిర్వహించనున్నారు. 3న 17వ వార్డులో మామిళ్లవాడలోని ఉర్దూ భవన్ వద్ద, 18వ వార్డులో ప్రతాపవాడ పాత శివాలయం టెంపుల్ వద్ద, 19వ వార్డులో పోచమ్మవాడ చౌరస్తా, 32వ డివిజన్‌లోని ప్రభుత్వ హైస్కూల్, 36వ డివిజన్‌లోని పారమిత స్కూల్ సమీపంలో, 39వ డివిజన్‌లోని బత్తుల వెంకన్న పార్కు, 41వ డివిజన్‌లోని గోపీకృష్ణ ఫంక్షన్ హాల్ సమీపంలో, 52వ డివిజన్‌లోని మహారాజ స్వీట్ హౌస్ సమీపంలో, 53వ డివిజన్‌లోని మైసమ్మ చెట్టు సమీపంలో, 57వ డివిజన్‌లోని మహాశక్తి ఆలయం వద్ద ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తారు.
- 4న 11వ డివిజన్‌లోని ప్రైమరీ హెల్త్ సెంటర్, 24వ డివిజన్‌లోని నిమ్మకాయల గోడ్డాం వద్ద, 43వ డివిజన్‌లోని మెమోరియల్ క్లబ్‌లో, 44వ డివిజన్‌లోని సత్యసాయిబాబా ఆలయం, 47వ డివిజన్‌లోని మధు గార్డెన్, 55వ డివిజన్‌లోని హనుమాన్ ఆలయం, 56వ డివిజన్‌లోని సాయిబాబా టెంపుల్ ఏరియా, 58వ డివిజన్‌లోని కేడీఆర్ పార్కు, 59వ డివిజన్‌లోని పోస్టాఫీస్ వద్ద, 60వ డివిజన్‌లోని సంతోషిమాత ఆలయం సమీపంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం

హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలో..

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 26: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్ పరిధిలో వార్డుల వారీగా సభలు నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎస్ సమ్మయ్య తెలిపారు. ఈ నెల 28న 1వ వార్డు కొత్తపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద, 2వ వార్డులో మామిళ్లవాడలోని ఉర్దూ భవన్ వద్ద, 3వ వార్డులో కుమ్మరివాడ చౌరస్తా వద్ద, 4వ వార్డులో ప్రతాపవాడలోని తొర్రి లింగయ్య ఇంటివద్ద సభలు నిర్వహించనున్నారు. అలాగే 29వ తేదీన 5వ వార్డులో పాతవాడ మూడు బజార్ల వద్ద, 6వ వార్డులో మారుతీనగర్‌లోని వెంకటరెడ్డి హౌస్ వద్ద, 7వ వార్డులో బండఅంకూస్‌వాడరోడ్డు పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద, 8వ వార్డులో ఇప్పలనర్సింగాపూర్ పాత గ్రామపంచాయతీ ప్రైమరీ స్కూల్ వద్ద, 20వ వార్డులో రాధాస్వామి సత్సంగ్ వద్ద గ్రామ సభలు నిర్వహిస్తారు. 4వ తేదీన 21వ వార్డులోని పప్పు శ్రీనివాస్ ఇంటి సమీపంలో, 22వ వార్డులో మాంటిస్సోరి స్కూల్ గ్రౌండ్ వద్ద, 23వ వార్డులో గ్రీన్ సెడ్జ్ స్కూల్ వద్ద, 24వ వార్డులో బోర్నపల్లి పాత జీపీ వద్ద సభలు నిర్వహించనున్నారు. 5వ తేదీన 25వ వార్డులో విద్యానగర్‌లోని పాత మాతృశ్రీ డిగ్రీ కాలేజీ వద్ద, 26వ వార్డులో సూపర్ బజార్‌లోని ఓల్డ్ వెంకటేశ్వర థియేటర్ వద్ద, 27వ వార్డులో మార్కెట్ చౌరస్తాలో, 28వ వార్డులో గంటి మారుతి ఇంటి వద్ద ప్రజాపాలన గ్రామసభ నిర్వహించనున్నారు. అలాగే 6వ తేదీన 29వ వార్డులోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ వద్ద, 30వ వార్డులో విద్యానగర్‌లోని కొత్త మాతృశ్రీ డిగ్రీ కాలేజీ వద్ద సభలు నిర్వహించనున్నారు.

ఇన్‌చార్జి అధికారుల నియామకం

కరీంనగర్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ పమేలా సత్పతి నియోజకవర్గానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నియమించారు. అలాగే, మండల, మున్సిపాలిటీల స్థాయిలో కూడా అధికారులను నియమించారు. ఒక్కో మండలానికి తహసీల్దార్, ఎంపీడీవోలతో రెండు బృందాలు, కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో 10, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీల్లో నాలుగేసి, కొత్తపల్లి, చొప్పదండి నగర పంచాయతీల్లో రెండేసీ బృందాలను ఏర్పాటు చేశారు. కాగా, కరీంనగర్ నియోజకవర్గ అధికారిగా ఆర్డీవో కే మహేశ్, హుజూరాబాద్‌కు ఆర్డీవో రాజు, మానకొండూర్‌కు జడ్పీ సీఈవో టీ పవన్‌కుమార్, చొప్పదండికి డీఆర్‌డీవో ఎల్ శ్రీలతారెడ్డిని నియమించారు. మండల స్థాయిలో పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులుగా జిల్లా వ్యవసాయాధికారి వాసిరెడ్డి శ్రీధర్ (గంగాధర), ఎస్‌డీసీ సదానందం (కరీంనగర్ రూరల్), ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ పీ నతానియల్ (చిగురుమామిడి), అడిషనల్ డీఆర్‌డీవో బీ వెంకటేశ్వర్లు (మానకొండూర్), జిల్లా మార్కెటింగ్ అధికారి వీ పద్మావతి (కొత్తపల్లి), జిల్లా పశువైద్యాధికి డాక్టర్ బీ నరేందర్ (చొప్పదండి), డీసీవో రామానుజాచారి (గన్నేరువరం), ఆత్మ పీడీ ఎన్ ప్రియదర్శిని (రామడుగు), వయోజన విద్య డీడీ ఎం జయశంకర్ (తిమ్మాపూర్), వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస్ (శంకరపట్నం), జిల్లా ఉపాధి కల్పనాధికారి దేవేందర్ (హుజూరాబాద్), పరిశ్రమల కేంద్రం జీఎం నవీన్‌కుమార్ (జమ్మికుంట), బీసీ సీడీవో అనిల్ ప్రకాశ్ (సైదాపూర్), హార్టీ కల్చర్ డీడీ బీ శ్రీనివాస్ (ఇల్లందకుంట), జిల్లా మత్స్య శాఖ అధికారి దేవేందర్ (వీణవంక), కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్ (కరీంనగర్ కార్పొరేషన్), జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి (హుజూరాబాద్ మున్సిపల్), డీఈవో జనార్దన్ (జమ్మికుంట మున్సిపల్), డీసీఎస్‌వో సురేశ్ (చొప్పదండి మున్సిపల్), డీఎం సివిల్ సప్లయ్స్ ఎం రజినీకాంత్ (కొత్తపల్లి మున్సిపల్)ను నియమించారు.

రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన డీఆర్

- రికార్డు గది పరిశీలించి, రిజిస్టర్ల తనిఖీ
- బీరువా నుంచి బయటకు తీసిన వీఆర్‌లపై ఆరా

అగంతకుడు తీసిన వ్యాల్యూమ్ రికార్డుల రిజిస్టర్లను పరిశీలిస్తున్న జిల్లా రిజిస్ట్రార్

కలెక్టరేట్, డిసెంబర్ 26: నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో గల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి కార్యాలయ తాళాలు పగులగొట్టి రికార్డులు ఎత్తుకెళ్లిన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించారు. అగంతకుడు బీరువా నుంచి బయటకు తీసిన రెండు 382, 363 నంబర్లు గల వ్యాల్యూమ్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. అలాగే, రికార్డుల వివరాలపై ఆరా తీశారు. రిజిస్టర్లు డిజిటలైజేషన్ చేశారా లేదా అని రికార్డు గది ఇన్‌చార్జిని అడిగి తెలుసుకున్నారు. చోరీ ఘటనలో ఏమైనా రికార్డులు ఉన్నాయా?, ఉంటే వాటిలో ఏఏ సంవత్సరాలకు సంబంధించిన డాక్యుమెంట్ల వివరాలు ఉన్నాయో తెలుసుకునేందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది రెండు రోజులుగా రికార్డు గదిలో తనిఖీలు చేస్తుండగా, మాన్యువల్ రికార్డు పుస్తకాలు భద్రం చేసిన విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం అర్ధరాత్రి రికార్డుల అపహరణపై విచారించేందుకు వచ్చిన పోలీసు అధికారులను నిందితుడిని త్వరగా పట్టుకోవాలని కోరారు. కాగా, రిజిస్ట్రేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో రెండు అంతస్తులు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు రికార్డు గది, స్టాంపులు, స్టాంపు పేపర్ల విక్రయ గది ఉన్నాయి. మొదటి అంతస్తులో జిల్లా రిజిస్ట్రార్, చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, రెండో అంతస్తులో ఆశాఖ డీఐజీ కార్యాలయం కూడా ఉంది. కార్యాలయంలో ఎలాంటి ఆర్థిక నిల్వలు ఉండకపోయినా, భూములు, భవనాలు, ఇతర రిజిస్టర్డ్ సంస్థలకు సంబంధించి అతి విలువైన సమాచార రికార్డులు ఉంటాయి. వాస్తవానికి ఈ కార్యాలయానికి మొత్తంగా రాత్రి పూట సెక్యూరిటీ కోసం వాచ్‌మెన్‌ను నియమించాల్సి ఉంటుంది. అయితే, అధికారులు పట్టించుకోకపోవడంతో అటెండర్లతోనే పొద్దంతా నెట్టుకొస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా పెద్దగా ఫలితం ఉండదనే అభిప్రాయాలు కార్యాలయవర్గాల నుంచే వ్యక్తమవుతున్నాయి. కాగా, రికార్డు గది గుట్టు తెలిసిన వారే ఈ చోరీకి పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నేటి నుంచి సైన్స్ తరగతులు

తెలంగాణచౌక్, డిసెంబర్ 26: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఐదో సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడో సెమిస్టర్ సైన్స్ ప్రయోగ తరగతులు బుధవారం నుంచి నగరంలోని ఎస్సారార్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ కేంద్రం అధికారి ఆడెపు శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

30న బల్దియా సర్వసభ్య సమావేశం

కార్పొరేషన్, డిసెంబర్ 26: కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఈనెల 30న ఉదయం 11 గంటలకు మేయర్ యాదగిరి సునీల్‌రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 22 ఎజెండా అంశాలతో కూడిన కాపీలను ఇప్పటికే పాలకవర్గ సభ్యులకు పంపిణీ చేశారు. కాగా, వీటిలో ఎక్కువగా అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఉన్నాయి.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 26: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్, డైరీని ఎంపీ బండి సంజయ్ కుమార్ మంగళవారం తన కార్యాలయంలో సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్ట రాజేశ్వర్, గన్నమనేని రంగారావు, రాష్ట్ర కార్యదర్శులు అంబటి వేణుకుమార్, అన్నమనేని తిరుపతిరావు, వీరమల్ల వెంకటరమణారావు, సభ్యులు రామస్వామి, శశిధర్ రెడ్డి, ప్రేమ్ చందర్ రెడ్డి, శ్రీధర్, హరిచరణ్, కరుణాకర్ రావు, శాంతిరాజ్, మల్లికార్జున్, శ్రీనివాస్, ఐలయ్య, వెంకటేశ్వర్లు, సంపత్ కుమార్, సత్యం, శ్రీనివాసరాజు, రవి, వేణుగోపాల్, కుమారస్వామి, సంపత్ పాల్గొన్నారు.

లైన్ మెన్‌ఆపరేటర్ సస్పెన్షన్

ముకరంపుర, డిసెంబర్ 26: విద్యుత్ శాఖ కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని 33/11కేవీ గుండి సబ్ స్టేషన్ లైన్ మెన్ ఆపరేటర్ ఏ వినయ్ కుమార్‌ను విధుల్లోంచి సస్పెండ్ చేస్తూ కరీంనగర్ రూరల్ డీఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 24న సబ్‌స్టేషన్ తనిఖీకి వచ్చిన అధికారులు, అక్కడ విధి నిర్వహణలో ఉన్న వినయ్‌కుమార్ తాగి ఉన్నట్లు గమనించారు. ఈ మేరకు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించారు. బ్రీత్ అనలైజర్ పరీక్ష రిపోర్టు మేరకు విధుల్లోంచి సస్పెండ్ చేస్తూ కరీంనగర్ రూరల్ డీఈ ఉత్తర్వులు జారీ చేశారు.

రేపు ఇంటర్వ్యూలు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 26: జర్మనీలో నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ రంగాల్లో ఉద్యోగాల కోసం ఈనెల 28న నగరంలోని నెహ్రూ యువ కేంద్రంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కే దేవేందర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 22 నుంచి 30 ఏళ్లలోపు ఉండి, నర్సింగ్ డిప్లొమా, జీఎన్ఎం, ఏఎన్ఎం పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. వివరాలకు వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in లో చూడాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 82478 38789/ 89190 47600/ 95739 45684లలో సంప్రదించాలని కోరారు.

చొప్పదండిలో చోరీ

చొప్పదండి, డిసెంబర్ 26: మండల కేంద్రంలోని సాయినగర్‌లో రిటైర్డ్ టీచర్ కామ్యోజుల రాంకిషన్‌రావు ఇంట్లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఎస్ఐ ఉపేంద్రాచారి తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్‌లో నివాసముంటున్న రాంకిషన్ రావు తన భార్య దేవితో కలిసి సోమవారం మధ్యాహ్నం కరీంనగర్‌లోని కూతురు ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం పని మనిషి రజిత వచ్చి చూడగా ఇంటి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. విషయం చుట్టు పక్కల వారికి చెప్పగా, వారు రాంకిషన్‌రావుకు సమాచారం అందించారు. రాంకిషన్ రావు కరీంనగర్ నుంచి తన కొడుకు శ్రీనివాసరావును తీసుకుని ఇంటికి వచ్చి చూడగా, తలుపులు పగులగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి వివరాలు సేకరించారు. కాగా, 80 గ్రాముల బంగారు ఆభరణాలు బీరువాలో భద్రపరచగా, ఎత్తుకెళ్లినట్లు రాంకిషన్ రావు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

30న లోక్ అదాలత్

కోర్టుచౌరస్తా, డిసెంబర్ 26: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 30న అన్ని కోర్టుల్లో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేశ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు హుజూరాబాద్ కోర్టుల్లో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వీటిలో రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు 2021, సివిల్ కేసులు 350 గుర్తించి, కక్షిదారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. అలాగే, మోటారు ప్రమాద కేసులు, చెక్ బౌన్స్, ఫ్యామిలీ దావాలు, బ్యాంక్, చిట్ ఫండ్, ఆర్టీసీ, ఇతర బీమా కంపెనీలకు సంబంధించిన కేసులు పరిష్కరించనున్నట్లు చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్, వాహనాల చలాన్ల కేసుల్లో జరిమానా విధిస్తారని తెలిపారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'ప్రజా పాలన'ను సద్వినియోగం చేసుకోవాలి

రాంనగర్, డిసెంబర్ 26: ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల కోసం అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

దోపిడీ రహిత సమాజం కోసమే సీపీఐ పోరాటం

- పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

తెలంగాణచౌక్/చిగురుమామిడి/మానకొండూర్ రూరల్/గన్నేరువరం/ శంకరపట్నం, డిసెంబర్ 26: దోపిడీ రహిత సమాజం కోసమే సీపీఐ పోరాటం చేస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న, బూడిద సదాశివ, బోనగిరి మహేందర్, నల్లగొండ శ్రీనివాస్, అంజలి, కొమురయ్య పాల్గొన్నారు. అలాగే, చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందుర్తి, సుందరగిరిలో పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, రాజు సంపత్, నాయకులు రాజు, శ్రీరాముల శంకర్, పెద్దపల్లి రాజమల్లు, దరిపల్లి అంకూస్, దూలం భద్రయ్య, శాతరాజు పోచయ్య పాల్గొన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో సీపీఐ జెండా ఆవిష్కరించారు. పార్టీ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, కోశాధికారి శ్రీనివాస్, బోయిని మల్లయ్య, కూన మల్లయ్య, పబ్బతి సాగర్ రెడ్డి, రాపోలు రాజమల్లు, లక్ష్మీరెడ్డి, బోయిని రాములు పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో సీపీఐ జెండాను పార్టీ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆవిష్కరించారు. నాయకులు గోదరి లక్ష్మణ్, కన్నం సదానందం, జానపట్ల దేవయ్య, ఏఐటీయూసీ నాయకులు బహదుల్లా, స్వామి, కొత్తపల్లి మొగిలి, హమాలీలు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

కనుల పండువగా దుర్గాభవానీ పల్లకీ సేవ

కరీంనగర్ రూరల్: డిసెంబర్ 26: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ఆలయ ధర్మాధికారి, వేదపండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పల్లకీ సేవ, సహస్ర దీపారాధన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పవనకృష్ణ శర్మ ఉయ్యాల సేవతో పాటు విశేష హారతి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యుడు వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి

జమ్మికుంట, డిసెంబర్ 26: మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో దేవాలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డుల రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్రీ శేష వరప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీదత్త పుణ్యక్షేత్రం గానుగాపూర్ నుంచి తీసుకువచ్చిన దత్త పాదుకలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తర్వాత ఆలయం ఆవరణలోని మేడి వృక్షం వద్ద ప్రతిష్టించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్‌తో పాటు స్థానిక కౌన్సిలర్లు అరుణ, సదానందం, భక్తులు పాల్గొన్నారు.

గంగాధర, డిసెంబర్ 26 : రామడుగు మండలం వెదిరలో నిర్వహించిన దత్తాత్రేయ జయంత్యుత్సవాల్లో మంగళవారం గంగాధర మండల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ జడ్పీటీసీ పుల్కం అనురాధ–నర్సయ్య, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, నాయకులు బండపెల్లి యాదగిరి, రేండ్ల రాజిరెడ్డి, వేముల అంజి, పెరుక శంకర్, మిట్టా నర్సయ్య, వేముల గంగన్న, పెంచాల చందు, పెరుక గవాస్కర్ తదితరులున్నారు